18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 పేజీలు 8

## 'నిగమ' సేవలు భేష్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



3 లో



దసరా మహోత్సవాలకు

## సర్వం సిద్ధం

2

# సామాన్యునికి ఉచిత ఇసుక







- ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉదారంగా లభించాలి
- ఇసుక విధానం సజావుగా అమలు అయ్యేలా పర్యవేక్షించాలి
- 15 రోజులకు ఒకసారి సమీక్షించి లోటుపాట్లు సరి చేయాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

**మచిలీపట్నం మేజర్ న్యూస్** : రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం సజావుగా అమలు అయ్యేలా పర్యవేక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఉచిత ఇసుక విధానంపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి ఉచిత ఇసుక ఆన్లైన్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సామాన్యునికి సైతం ఉచిత ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉదారంగా లభించేలా పర్యవేక్షించాలన్నారు. ఉచిత ఇసుక ఆన్లైన్ పోర్టల్ www.sand.ap.gov.in ద్వారా వినియోగదారుడు ఇసుక బుక్ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే సంబంధిత గ్రామ సచివాలయాల్లో కూడా నేరుగా ఉచిత ఇసుక బుక్ చేసుకోవచ్చన్నారు. ఈ విషయంలో స్థానిక గ్రామపంచాయతీలు ఏ ఒక్కరు ఇసుకను దుర్వినియోగం చేసుకోకుండా పర్యవేక్షించాలన్నారు. 15 రోజులకు ఒకసారి మరల సమీక్షించి లోటుపాట్లు ఏమైనా ఉంటే సరి చేయాల్సి ఉంటుందన్నారు.

మిగతా 2లో

ఆపరేషన్ బుడమేరుకు

## యాక్షన్ ప్లాన్



- ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, సర్వే అధికారులతో సమీక్ష
- విజయవాడలోనే 70 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి
- సీఎంకు నివేదిక అందించిన తరువాత ఆపరేషన్ బుడమేరు ప్రారంభిస్తాం
- విజయవాడ క్యాంపు కార్యాలయంలో బుడమేరు విస్తరణపై సమీక్ష నిర్వహించిన మంత్రి నిమ్మల రామానాయుడు

7 లో




## ఆక్వా రంగానికి

### రూ.వేల కోట్ల సబ్సిడీ

- గత ప్రభుత్వంలో ఆక్వా జోన్ కే రాయితీలు
- ప్రస్తుతం అన్ని జోన్‌లలోను రాయితీలు
- రొయ్యల మేత, విత్తనంలోనూ 'జె' టాక్స్ వసూలు
- ఆక్వారంగానికి పూర్తిస్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం
- కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ

వివరాలు 2లో...

ఘనంగా మహాకవి, పద్మ భూషణ్

## డా. బోయి భీమన్న

### 113వ జయంతి ఉత్సవం

- రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కన్నులపండుగగా వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

7

## రుణాల రీషెడ్యూలింగ్‌ని

### సద్వినియోగం చేసుకోవాలి

- వినియోగ రుణాలు, కొత్త మూలధన రుణాలూ పొందేందుకు వీలు
- బాధితులు త్వరితగతిన బ్యాంకులకు దరఖాస్తులు సమర్పించాలి
- రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

7

(మొదటిపేజీ తరువాయి)



# 'నిగమ' సేవలు భేష్

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ మేజర్ న్యూస్ :** వరద బాధితులకు ఆరు వస్తువుల తో కూడిన కిట్లను అందజేసిన నిగమ ఫౌండేషన్ సేవలను రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత కొనియాడారు. నగరంలోని భవానీ ఘాట్ స్వాతి సెంటర్‌లో వరద బాధితులకు మంత్రి కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పది రోజుల పాటు రేయింబవళ్ళు కష్టపడి విజయ వాడ వరద బాధితులను ఆదుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు స్ఫూర్తితో పలు స్వచ్ఛంధ సంస్థలు కూడా వరద బాధితులకు అండగా నిలిచారన్నారు. అనంతపురానికి చెందిన నిగమ ఫౌండేషన్ రూ.650 విలువ కలిగిన కిట్లను 1200 కుటుంబాలకు అందజేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఒక్కో కిట్ లో స్టీల్ ప్లేట్, బౌల్, దుప్పటి, టవల్..ఇలా ఆరు రకాల వస్తువులను ఉన్నాయన్నారు. రూ.5 లక్షల విలువైన కిట్లను వరద బాధితులకు అందజేసిన నిగమ ఫౌండేషన్ నిర్వహాకుడు సమీర్ కుమార్ ను మంత్రి సవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాలకు సర్వం సిద్ధం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 3 నుండి 12, 2024 వరకు జరిగే దసరా మహోత్సవాలకు విజయవాడ నగరపాలక సంస్థ చేయవలసిన ఏర్పాట్లను సర్వం సిద్ధం చేస్తున్నట్లు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తన చాంబర్లో దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాటాడుతూ దసరా ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు కలకుండా విజయవాడ నగరపాలక సంస్థ అన్ని రకమైన చర్యలు తీసుకుంటుందని వరకు కావాల్సిన త్రాగునీటి ఏర్పాట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, క్లారక్ రూంలు, పారిశుధ్య నిర్వహణ, గుడి వరకు వెళ్లే రోడ్లకి ప్యాచ్ వర్క్ ఏర్పాట్లు సర్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. శరన్నవరాత్రుల్లో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా 35 లక్షల త్రాగునీటి వాటర్ బాటిల్స్, ప్యాకెట్లు, 150 తాత్కాలిక మరుగుదొడ్లు, 6 క్లారక్ రూములు, 27 ప్రాంతాలతో 1400 పారిశుధ్య కార్మికులతో మూడు షిఫ్ట్ లలో పారిశుధ్య నిర్వహణ, 24x7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు, భక్తులు వెళ్లే గిరి ప్రదక్షిణ దారిలో ప్యాచ్ వర్క్ ఇలాంటి ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో లాగానే ఈసారి కూడా భవాని భక్తుల రెడ్ క్లాత్ కొరకు కన్వేయర్ బెల్ట్, 18 ట్రాక్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# సామాన్యునికి ఉచిత ఇసుక

(మొదటిపేజీ తరువాయి)



వినియోగదారులకు ఉచిత ఇసుక అందించడంలో ప్రభుత్వఅధికారులు సౌకర్యం కల్పించేవారుగా (ఫెసిలిటేటర్‌గా) వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్కరికి వారికి కావాల్సినంత ఇసుక అందించేలాగా చూడాలన్నారు. వినియోగదారులు ఉచిత ఇసుక పొందుటకు కేవలం రవాణా, నిర్వహణ ఖర్చులు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఉచిత ఇసుకను ఇష్టానుసారంగా ఎవరు కూడా తీసుకుపోరాదని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక రవాణాలో సేవా ప్రమాణాలు చాలా ముఖ్యమన్నారు ప్రభుత్వం గానీ ఆన్లైన్ పోర్టల్ గానీ వినియోగదారునికి స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ఎవరు ఉచిత ఇసుక తీసుకున్న ఆయా గ్రామపంచాయతీ పరిధిలో సమాచారం ఉండాలని వారు వినియోగదారులు ఇల్లు కట్టుకుంటున్నారా లేదా గమనించాలన్నారు. గృహ నిర్మాణం సులభతరం కావాలన్నారు. అన్ని రీచ్ లలో ఇసుక అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉచిత ఇసుక పొందేందుకు అయ్యే ఖర్చును చాలా వరకు తగ్గించాలని అప్పుడే వినియోగదారుల్లో సంతృప్తి ఉంటుందన్నారు. సామాన్యులు ఎడ్ల బండిలో గాని ట్రాక్టర్లో గాని ఇసుకను ఉచితంగా తరలించేందుకు అనుమతించాలన్నారు. ఉచిత ఇసుక ఎక్కడికి రవాణా అవుతుందో వాహనాన్ని ట్రాకింగ్ చేసి దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కృష్ణాజిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా గనుల అధికారి కొండారెడ్డి, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఎం వి ఐ సిద్ధిఖ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆక్వా రంగానికి రూ.వేల కోట్ల సబ్సిడీ



**పామర్రు, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆక్వా రంగానికి ప్రతిఏటా వేలకోట్ల రూపాయల సబ్సిడీ అందిస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. వరల్డ్ ఫుడ్ ఇండియా-2024 కార్యక్రమాన్ని నేటి నుండి ఈ నెల 22వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 24 భారీ పరిశ్రమలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు ప్రారంభోత్సవం గావించే కార్యక్రమంలో భాగంగా బుధవారం పామర్రు మండలం కురుమద్దాలి గ్రామ పరిధిలో ప్రైవేట్ రంగంలో భారీ పెట్టుబడితో వెలగపూడి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసిన శ్యామ్ ఆక్వా ఎక్స్పోర్ట్స్ పరిశ్రమను భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు., ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి చేతుల మీదుగా శ్యామ్ ఆక్వా ప్రారంభించడం, 2000 మందికి ఉపాధి కల్పించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రిత్వ శాఖ ఏడాదికి వేల కోట్ల రూపాయల సబ్సిడీ ఆక్వారంగానికి అందిస్తోంది అన్నారు. గతంలో కేవలం ఆక్వా జోన్ కే సబ్సిడీ ఇచ్చే వారిని, ఆక్వా జోన్ తో నిమిత్తం లేకుండా అందరికీ సబ్సిడీ అందించుటకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆక్వా జోన్ ప్రకటించి కొద్ది వరకే ఏర్పాటు చేసిందని, మేత, సీడీ లో జే టాక్స్ వసూలు చేశారని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రంగానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు పెద్ద ఎత్తున రాయితీ కల్పిస్తూ, సబ్సిడీలు ఇస్తున్నాయన్నారు. పారిశ్రామికవేత్తలకు పూర్తిగా ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో త్వరలో 1000 కోట్లతో బిట్స్ పిలాని రాబోతోందని, దీనిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లాతో మాట్లాడారని అన్నారు. అంతేకాకుండా న్యాయ విశ్వవిద్యాలయం కూడా రాష్ట్రంలో ఏర్పాటు కానున్నదని తెలిపారు. రాష్ట్రంలో కేంద్ర సహకారంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు 5 వేల కోట్ల రూపాయల క్రెడిట్ అందుబాటులోకి తెచ్చే విధంగా, తద్వారా పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. భారతదేశ ఆర్థిక వృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ఆక్వా రంగానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏపీని ఆక్వా హబ్ గా మార్చేందుకు ఆక్వా రంగంలో అనేక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పూర్తిగా ప్రభుత్వ రంగంలో ఇది సాధ్యం కాదని, పరిశ్రమల స్థాపనలో ప్రైవేటు రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఆక్వా రంగ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆక్వా రంగానికి హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. రాష్ట్రానికి 970 కి.మీలకు పైగా పొడవైన సముద్ర తీర ప్రాంతం ఉంది. దాన్ని ఆధారంగా చేసుకుని లక్షలాది మంది జీవిస్తున్నారు. గతంలో 2014-19 మధ్య కాలంలో రాష్ట్ర మత్స్య ఉత్పత్తుల్ని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడం ద్వారా వేల కోట్ల ఆదాయం పొందాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా సముద్ర తీర ప్రాంతంలో ఆక్వా హబ్స్ ఏర్పాటు చేశాం. యూనిట్ విద్యుత్ రూ.2కే అందించాం. కానీ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవస్థ మొత్తాన్ని భ్రష్టు పట్టించాడు. సీడ్ రెగ్యులేటరీ యాక్ట్ పెట్టి అధనపు ట్యాక్సులు బాదాడు. ఫీడ్ విషయంలోనూ అదే విధమైన దోపిడీ కారణంగా నాణ్యమైన సీడ్ అందక, ఫీడ్ ధరలు భరించలేక రైతులు అప్పుల పాలయ్యారు. చాలా మంది ఈ వ్యవస్థను వదిలేశారు. చివరికి ఆటుపోట్లు ఎదుర్కొని పంట పండించినా.. కొనుగోలు సమయంలో సిండికేట్ల కారణంగా దారుణంగా నష్టపోయారు. సంప్రదాయ మత్స్యకారులందరినీ నట్టేట ముంచి.. ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్య వ్యవస్థను ఫినిష్ చేశారు. జగన్ రెడ్డి అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే కూడా భయపడే పరిస్థితి దాపురించింది. చివరికి లులూ లాంటి ప్రఖ్యాత సంస్థ ప్రతినిధి ఏపీకి అసలు రావొద్దని ప్రకటించారంటే ఏపీలో ఉన్న పరిస్థితుల్ని అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అందించే సబ్సిడీలను అందిపుచ్చుకుని మత్స్య రంగాన్ని పురోభివృద్ధిలో నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే సమయంలో ఎంఎస్ఎంఈ రంగానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని కూడా జత చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. దాదాపు 2000 మందికి ఉపాధి కల్పించేలా శాం ఆక్వా ఏర్పాటు అభినందనీయం. ఇలాంటి మరిన్ని యూనిట్లు అందుబాటులోకి రావాలి. పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన వెలగపూడి సాంబ శివరావు, అతని కుమారుడు వెంకటేశ్వరరావు వ్యాపారంలో మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో రొయ్యల ప్రాసెసింగ్ మాత్రమే జరుగుతోందని, త్వరలోనే చేపల ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో ఏపీ మత్స్య రంగాన్ని, ఫుడ్ ప్రాసెసింగ్ వ్యవస్థను దేశానికి ఆదర్శంగా మార్చుకుందామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. పామర్రు, పెనమలూరు, గుడివాడ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, ఉండి మాజీ శాసనసభ్యులు మంతెన రామరాజు ఈ సమావేశంలో మాట్లాడుతూ శ్యామ్ ఆక్వా దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తొలుత వెలగపూడి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు వెలగపూడి సాంబశివరావు, శ్యామ్ ఆక్వా యాజమాన్యం వెలగపూడి వెంకటేశ్వరరావు, జితేంద్ర, విజయకృష్ణ మంత్రులకు, ప్రజాప్రతినిధులకు స్వాగతం పలుకగా, కుమారి వెలగపూడి అక్షయ సభికులకు స్వాగత నోట్ సమర్పించారు. ఈ సందర్భంగా పామరు సీఐ బి సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు పోలీసు వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వెంకట్రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఏ. చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు







భగత్ సింగ్ స్మృతిలో 117వ జయంతి సందర్భంగా దిశ విద్యార్థి సంఘం, నవజవాన్ భారత్ సభ ఆధ్వర్యంలో

# వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 28న భారత యువతలో అణచజాలని స్ఫూర్తి నింపిన షహీద్-ఎ-ఆజమ్ భగత్‌సింగ్ 117వ జయంతి. ఈ సందర్భంగా భగత్‌సింగ్ దేశ యువతకు వదిలి వెళ్ళిన వారసత్వాన్ని, స్వాతంత్ర్య భారతదేశం గురించి ఆయన, తన సహచరులు చేసిన ఆలోచనలను మరొక్కసారి గుర్తు చేసుకోవడానికి దిశ విద్యార్థి సంఘం (దిశ), నవజవాన్ భారత్ సభ (ఎన్.బీ.ఎస్) విజయవాడ నగరంలోని వివిధ స్కూళ్ళు, కాలేజీలు, హాస్టళ్ళలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించ తలపెట్టాయి. భారత ప్రజల నిజమైన స్వేచ్ఛ కోసం భగత్‌సింగ్, అతని సహచరులు అసాధారణమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారు, తమ జీవితాలను సైతం త్యాగం చేశారు. వారు చేసిన ఆలోచనలు నేడు మన సమాజాన్ని పీడిస్తున్న సామాజిక అసమానతలు, అవినీతి, దోపిడీ వంటి అనేక సమస్యలకు పరిష్కారాలు వెతికేందుకు దారి చూపుతాయి. భారత యువతలో నిద్రాణమై ఉన్న అసమాన సృజనాత్మక శక్తులు దేశంలోని మెజారిటీ ప్రజల విముక్తికి తోడ్పడగలవన్నది వారి ప్రగాఢ విశ్వాసం. భగత్‌సింగ్, అతని సహచరుల ఆలోచనల శక్తిని గుర్తించి, వారి విశ్వాసాన్ని నిజం చేయడానికి సాధ్యమైనంత కృషి చేయాలనే ఉద్దేశంతో దిశ, ఎన్.బీ.ఎస్ ఈ పోటీలను నిర్వహిస్తున్నాయి. ప్రజల జీవితాలను దుర్భరంగా మారుస్తున్న సామాజిక సమస్యల పట్ల విద్యార్థులు, యువతకి అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నాయి. నగరంలోని వివిధ స్కూళ్ళు, కాలేజీలు, హాస్టళ్ళలో జరిగే ఈ పోటీల ద్వారా భగత్‌సింగ్ ఆలోచనలు, నేటి సమాజంలో వాటి ఆవశ్యకత గురించి తెలుసుకునేందుకు, చర్చించేందుకు విద్యార్థులకు అవకాశం లభిస్తుంది.

**వ్యాస రచన పోటీ అంశం:** "భగత్‌సింగ్ త్యాగం: భారతదేశంలో సామాజిక మార్పు, యువత పాత్ర" **వక్తృత్వం పోటీ అంశం:** "స్వాతంత్ర్యంపై భగత్‌సింగ్ ఆలోచనలు – నేటి పరిస్థితి" సెప్టెంబర్ 28, భగత్‌సింగ్ జయంతి నాడు బహుమతులు అందజేయబడతాయి. ఈ పోటీలలో పాల్గొనాలని, భగత్‌సింగ్ ఆశయాలకు అనుగుణంగా నేడు మన సమాజంలో ఉన్న సమస్యలకు దీర్ఘకాల పరిష్కారాలను కనుగొనేందుకు తమ సృజనాత్మకతను ఉపయోగించాలని విద్యార్థులను దిశ, ఎన్.బీ.ఎస్ విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయి. పోటీలలో పాల్గొనాలనుకునే విద్యా ర్థులు కింది లింక్ సాయంతో రిజిస్టర్ చేసుకోగలరు: https://forms.gle/SEmVgTLe7eQEMcts6. మరింత సమాచారం కోసం బి.శ్రీనివాస రావు(మొబైల్: 9493939226), అమూల్య (మొబైల్: 9133844458)లను సంప్రదించగలరు.

## ప్రతి విద్యార్థి పరిశుభ్రతను తప్పక పాటించాలి






**పెడన, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి తాను విద్యార్థి దశ నుండే పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎం గోపాలరావు విద్యార్థులను కోరారు. ఈ మేరకు బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సభలో కమిషనర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవిస్తూ స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకొని సమిష్టిగా ప్రతి విద్యార్థి ముందుకు వెళ్లాలని విద్యార్థులను కోరారు. అంతేగాక ప్రతి విద్యార్థి తాను శుభ్రంగా ఉంటూ తన పరిసరాలను కూడా పరిశుభ్రతగా ఉంచుకునేలా అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి విద్యార్థిచే ప్రమాణాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### ముండ్రా దంపతులకు ప్రముఖుల ఘన నివాళులు



**నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** పట్టణ ప్రముఖులు ముండ్రా మస్తానయ్య, వెంకట నరసమ్మ ల పెద్దకర్మ కార్యక్రమం గురువారం నాడు పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. మాజీ మంత్రులు వసంత నాగేశ్వరరావు, నెట్టెం రఘురాం, వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు దంపతుల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ముండ్రా రంగారావు, రాటకొండ చంద్రం, రాటకొండ గిరి, తెలుగు యువత నాయకులు చావా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### హంసలదీవిలో ఫాగింగ్ చేయించిన అధికారులు



**కోడూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హంసలదీవి పంచాయతీలోని హంసలదీవి, పాలకాయ తిప్ప గ్రామాల్లో పంచాయతీ అధికారులు గురువారం రాత్రి దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. హంసలదీవి పాలకాయతిప్ప గ్రామాల్లోని ప్రతి వీధిలో ఆటో ద్వారా ఫాగింగ్‌ను నిర్వహించారు. ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు, ఈఓపిఆర్డి నాగ రేవతి ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి లీలా ప్రియాంక ఈ ఫాగింగ్ ను చేయించారు. ఉల్లిపాలెం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ శంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోజ్, ఫిషరీస్ అసిస్టెంట్ కోలా నరేంద్ర, సర్వేయర్‌నాగరాజు, వీఆర్వో దాసరిబాబురావు పర్యవేక్షించారు.



### ఘనంగా గణపతి విగ్రహాల నిమజ్జనోత్సవం

నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:గణపతి పప్పా మోరియా, జై గణేష జయ జయ గణేష నామంతో నందిగామ పట్టణం మారుమోగింది, నందిగామ పట్నంలోని గణపతి మహోత్సవాల్లో భాగంగావాసవి మార్కెట్ కూరగాయల మార్కెట్, మెయిన్ బజార్, పలు కూడళ్లలో భక్తులు పూజించిన మహాగణాధిపతి నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు,.13 రోజులు భక్తులచే పూజలు అందుకున్న మహాగణాధిపతికి గురువారం మహాగణాధిపతికి విశేష అర్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు పూర్ణాహుతి పూజల తో గణపతి మహోత్సవాలు ముగిసాయి, సాయంత్రం అయా ప్రాంతాలలో కొలువుదీరిన మహాగణాధిపతిని పూలతో అలంకరించిన వాహనంపై గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పురోహితుల వేదమంత్రోచ్చారణ నడుమ ఏర్పాటు చేసి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ పట్టణంలో మహాగణాధిపతి ఊరేగించి స్వామివారిని కృష్ణా నదిలో నిమజ్జనం చేసి తల్లి ఒడిలోనికి సాగనంపారు, వాసవి మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి నీ నిమజ్జనోత్సవం వల్ల భాగంగా ఏర్పాటు చేసిన బేతాళ కోయ నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. చివరి రోజు మెయిన్ బజార్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కమిటీ సభ్యులు నిర్వహించారు.



### కమ్యూనిటీ భవనం, దోబీఖానాకు స్థలం కేటాయించండి

**చల్లపల్లి సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పాగోలు గ్రామంలోని సర్వే నెంబరు 429లోని సీలింగ్ భూమిలో దోబీఖానా, రజక సంఘం కమ్యూనిటీ భవనం నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ పాగోలు రజక సంఘం ప్రతినిధులు తహసీల్దార్ డి.వనజాక్షిని కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. పాగోలు గ్రామంలో సుమారు 170 మంది రజక కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కులవృత్తిపై ఆధారబడి జీవించే రజకులకు కమ్యూనిటీ భవనం, దోబీఖానాలు లేవన్నారు. సీలింగ్ భూమి 20 సెంట్లు కమ్యూనిటీ భవన నిర్మాణానికి కేటాయించాలనీ, 10 సెంట్లు దోబీఖానాకు కేటాయించాలనీ, గ్రామ పంచాయతీ తీర్మానం చేసేలా చొరవ చూపాలని కోరారు.

### బీసీల పక్షపాతి చంద్రబాబు

**చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ ప్రతిపాదనలపై కృతజ్ఞతలు**

**టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్**



**చల్లపల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటం, బీసీ రక్షణ చట్టానికి రూపకల్పన చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించటం పట్ల టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలకు చట్టసభల్లో సమానమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో వారికి 33శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనలను కేంద్రం ఆమోదానికి పంపాలని నిర్ణయించటం ద్వారా చంద్రబాబు బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో 3736 మద్యం దుకాణాల్లో కల్లుగీత కులాలకు 10శాతం కేటాయించటం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 100 మంది బీసీ విద్యార్థులతో ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిళ్ల బలోపేతానికి రూ.10కోట్లు కేటాయించటం, 23 జిల్లా కేంద్రాల్లో బీసీ భవన నిర్మాణానికి స్థలాలు గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించటం తదితర కార్యక్రమాల కోసం ముఖ్యమంత్రి, క్యాబినెట్ నిర్ణయించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

### ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక కోనేరు సెంటర్‌లో ప్రధాన మంత్రి చేపట్టిన స్వచ్ఛ భారత్ అనే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతహి సేవ 2024 అనే అంశం మీద సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా స్వచ్ఛ భాగిదారి అంశంలో గురువారం మున్సిపల్ కార్పొరేషన్ నుండి కోనేరు సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిం చాలని, వారి ఇంటి వద్ద, పరిసరాలు శుభ్రంగా వున్నప్పుడే సమాజం పరిశుభ్రంగా ఉంటుందని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్ ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ సరికొత్త పథకం 'ఐసిఐసిఐ ప్రూ సిగ్నేచర్ పెన్షన్'ను ప్రారంభించింది, ఇది మార్కెట్ లింక్డ్ పెన్షన్ ప్రోడక్ట్‌ని వినియోగదారులకు ఖర్చు, పన్ను సమర్థవం తమైన రిటైర్‌మెంట్ ఫండ్‌ను నిర్మించడానికి వీలు కల్పిస్తుంది. రిటైర్‌మెంట్ ప్లానింగ్ అనేది కీలకమైన అంశం.. కస్టమర్‌లందరూ ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేందుకు తప్పనిసరి. ఈ ప్రత్యేకమైన పథకం రిటైర్‌మెంట్ ప్లానింగ్‌లో చేరడం, ఆదాయాన్ని పెంచే దశలు రెండింటినీ సమర్థవంతంగా ప్రణాళిక చేసుకోవడానికి వినియోగదారులకు సహాయపడుతుంది.



## స్వర్ణ ఆంధ్ర 2047 డాక్యుమెంట్ తయారీపై సమీక్ష



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 డాక్యుమెంట్ తయారీపై గురువారం ఉదయం అమరావతి రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ పాల్గొన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లక్ష్యంలో భాగంగా రాబోయే ఐదేళ్లకు జిల్లా ఏ విధంగా ఉండాలో కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ప్రాథమిక రంగంలో వ్యవసాయం, అటవీ, పశుపోషణ, ఆక్వాకల్చర్, కోళ్ల పెంపకం, మైనింగ్.. ద్వితీయ రంగంలో క్వారీయింగ్, తయారీ.. అదేవిధంగా తృతీయ రంగంలో వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, విద్య, ఆరోగ్యం, పర్యాటకం, సేవలు, బీమా మొదలైన అంశాల ఆధారంగా డాక్యుమెంట్ తయారు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ జీవి సూర్యనారాయణ, సిపిఓ గణేష్ కృష్ణ, జెడ్పి సీఈవో ఆనంద్ కుమార్, డీఎం అండ్ హెచ్వో డాక్టర్ జి గీతాబాయి, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి శివప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, భూరికార్డులు సర్వే ఏడి మనీషా త్రిపాఠి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి మైత్రీ ఫౌండేషన్ విరాళం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పట్టణంలో దుకాణాలన్నీ తిరిగి సేకరించిన విరాళాలు మొత్తం కలిపి 100116 రూపాయిలు చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోరాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో సీఎంను కలిసి మైత్రీ బృందం చెక్ ఇచ్చి మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కష్ట సమయంలో ప్రజలకు సాయం అందించి. స్వచ్ఛంద సంస్థగా స్పందించి దాతృత్వాన్ని చాటిన మైత్రీ బృందాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. వరద బాధితుల సేవలో పలు స్వచ్ఛంధ సంస్థలు ఎంతో గొప్పగా పనిచేశాయని అన్నారు. ఈకార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు బీబీయస్ ప్రసాద్, కనకరాజు,దీప్తి, వక్కంటి రమాదేవి, ఫణి,అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా లాయర్స్ ఫోరం ఏపీ స్టేట్ సెక్రటరీగా ఆజాద్



నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: నందిగామ ప్రాంతానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎస్ఎం కె. ఆజాద్ ఆల్ ఇండియా లాయర్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటరీగా నియమితులయ్యారు తనపై నమ్మకం ఉంచి సెక్రెటరీగా నియమించినందుకు నేషనల్ చైర్మన్ వినోద్ కుమార్ గోయల్,స్టేట్ ప్రెసిడెంట్ జక్కీ అనిల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆజాద్ న్యాయవాదుల యొక్క సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం చేందుకు కృషి చేస్తామని తెలిపినారు. ఏ జి పి లు మట్ట ప్రసాద్, దర్శి అర్జున్ హైకోర్టు, న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు, కొమ్మినేని మౌళేశ్వరరావు, దగ్గుపాటి కమలాకర్, బొబ్బిలిపాటి భాస్కర్ రావు, గోబేరు శివరామకృష్ణ, అరుణ్ తదితరులు ఆజాద్ ని అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో యాక్సిస్ బ్యాంక్ మరో 6 కొత్త శాఖలు



గుంటూరు మేజర్ న్యూస్ : ప్రైవేట్ బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద బ్యాంకింగ్ సంస్థగా ఐన యాక్సిస్ బ్యాంక్ కొత్తగా 6 శాఖలను ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ ద్వారా వినియోగదారులకు విస్తృత శ్రేణి బ్యాంకింగ్ సేవలను అందించనుంది. ఈ కొత్త శాఖలను గుంటూరు జిల్లాలోని పొన్నూరు, అమరావతి రోడ్డులో, రావులపాలెంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, తిరుపతి జిల్లా వెంకటగిరి, వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, అనంతపురం జిల్లా రాంనగర్(అనంతపురం)లో ప్రారంభించింది. గుంటూరులోని అమరావతి రోడ్డులో 194వ శాఖను బ్రాంచ్ ఆపరేషనల్ హెడ్ షేక్ రసూల్ సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చలపతి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ వీరాంజనేయులు ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ డైరెక్టర్ దేగల ప్రభాకర్, బ్రహ్మర టౌన్‌షిప్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావులు విచ్చేశారు. ఈ కొత్త శాఖల్లో విభిన్న బ్యాంకింగ్‌కు అనుగుణంగా వ్యక్తిగత బ్యాంకింగ్, డిజిటల్ బ్యాంకింగ్ లోన్ ప్రొడక్ట్‌లు (వ్యక్తిగత, బంగారం, ఇల్లు, వాహనం, వర్కింగ్ క్యాపిటల్, టర్మ్ మొదలైనవి), బీమా సౌకర్యాల వంటి విస్తృత శ్రేణి బ్యాంకింగ్ సేవలను అందిస్తాయి. కార్పొరేట్, ఎంఎస్ఎంఈలతో పాటు వ్యవసాయం, రిటైల్ వ్యాపారాలకు సేవలు అందిస్తుంది. ఈ శాఖలు గ్రామీణ, బ్యాంకు లేని ప్రజలకు కూడా సేవలను విస్తరింపజేస్తాయి.

ఈ సందర్భంగా ప్రెసిడెంట్, బ్రాంచ్ బ్యాంకింగ్, హెడ్ ఆర్నికా దీక్షిత్ మాట్లాడుతూ ఈ శాఖల ద్వారా, యాక్సిస్ బ్యాంక్ బ్యాంకింగ్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం తోపాటు ఈ ప్రాంతాల ఆర్థిక వృద్ధికి దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న ట్లు తెలిపారు. బ్యాంక్ తన కస్టమర్లకు అత్యాధునిక సాంకేతికతను అందించ డంతో పాటు రోజువారీ లావాదేవీలలో సులభంగా డిజిటల్ చెల్లింపు పరిష్కా రాలను అవలంబించడానికి అవకాశం కల్పిస్తుందని అన్నారు. నగదు రహిత లావాదేవీల ద్వారా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి యాక్సిస్ బ్యాంక్ దేశవ్యాప్తంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శాఖల ద్వారా, యాక్సిస్ బ్యాంక్ బ్యాంకింగ్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం, ఈ ప్రాంతాల ఆర్థిక వృద్ధికి దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. బ్యాంక్ తన కస్టమర్లకు అత్యాధునిక సాంకేతికతతో సన్నద్ధం చేస్తుంది. వారి రోజువారీ లావాదేవీలలో సులభంగా డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అవలంబించడానికి వారికి అధికారం ఇస్తుంది. నగదు రహిత లావాదేవీల పర్యావరణ వ్యవస్థను సులభతరం చేయడానికి యాక్సిస్ బ్యాంక్ దేశవ్యాప్తంగా అవసరమైన మౌలిక సదుపాయాలను అందిస్తోంది. యాక్సిస్ బ్యాంక్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 194 శాఖలు, ఏటిఎంలను కలిగి ఉంది.

# నేడు నాటిన మొక్కే రేపు పర్యావరణ రక్షణ కవచం




### పచ్చదనం పరిశుభ్రతతోనే మన ఆరోగ్యానికి భద్రత

మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడమే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరిల లక్ష్యం.. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం డివిజన్ లో ఎమ్మార్వో ఆఫీస్, సబ్ జైల్ వెనకాల గల రెవిన్యూ స్థలంలో నీరు నిల్వ ఉండి చెరువును తలపిస్తున్నందున దోమలు ఏర్పడి వ్యాధులు వస్తున్నాయని చుట్టుపక్కల కుటుంబాల ప్రజలు మంత్రి కొల్లు రవీంద్రకు ప్రజా దర్బారులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా అక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంజన్ తో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో నీరు తోడించి, డ్రైనేజీల్లో దోమల మందు పిచికారి చేయించి, 45వ డివిజన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్ఐ, వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి.ఫణి కుమార్, డివిజన్ సచివాలయ అడ్మిన్ షేక్ అల్లా బక్షు, తదితర సచివాలయ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మొక్కలు నాటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మార్వో, సబ్ జైల్ వెనుక భాగాన రెవెన్యూ స్థలంలో నీరు చెరువును తలపించే విధంగా నిల్వ ఉండి చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి విషయం తెలిసిన వెంటనే ఇంజన్ తో నీరు తోడించి చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బందులు పడకుండా డ్రైనేజీ వ్యవస్థను సరి చేస్తామని అక్కడి ప్రజలకు గొర్రెపాటి గోపీచంద్ హామీ ఇచ్చారు.గత వైసిపి పాలకుల నిర్లక్ష్యం వల్ల మచిలీపట్నంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వీర్యమైందని మండిపడ్డారు.కొద్దిపాటి వర్షానికి 45వ డివిజన్ లోని ప్రధాన డ్రైనేజీ సరిగా లేనందున బస్టాండ్, జిల్లా కోర్టు సెంటర్,లక్ష్మీ టాకీస్ సెంటరు, సిడిబి అగ్రహారం పూర్తిగా మునిగిపోతోందని, అట్లా వర్షం వచ్చినప్పుడు మునగకుండా డ్రైనేజీ వ్యవస్థని సరి చేసే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి లు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నారు అన్నారు.మచిలీపట్నం నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో సుందర నగరంగా తీర్చిదిద్దాలి అనే ఉద్దేశంతో ఇప్పటికే మున్సిపల్ అధికారులతో ప్రతి డివిజన్ లోను శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తూ, అక్కడ ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటూ ఆ సమస్యలను పరిష్కరించే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి లు కృషి చేస్తున్నారు అన్నారు. ప్రజలు కూడా ఆలోచన చేసి డ్రైనేజీల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలు వేయకుండా శానిటేషన్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందజేయాలని, పరిశుభ్రతతోనే మనం ఆరోగ్యంగా ఉండగలమని ప్రజలు గ్రహించాలి అన్నారు. మచిలీపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.కాలుష్యం నుండి మనల్ని మనం కాపాడుకోవాలి అంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ఈరోజు నాటిన మొక్కే రేపు మనకు రక్షణ కవచంగా మారుతుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ కార్యక్రమానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు.మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ.చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షించడమే కాకుండా మచిలీపట్నం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత నగర ప్రజలపై ఎంతో ఉంది అన్నారు.



# నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల అప్లోడింగ్‌లో అవరోధాలను తొలగించాలి



## ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో కేటాయించిన రు.256 కోట్లు రైతుల ఖాతాల్లో త్వరగా జమ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు వినతిపత్రం సమర్పించిన "ఆళ్ళ"

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014–2019 లో నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు చేసిన పనులకు సంబంధించి కోర్టు ఆదేశాల మేరకు పెండింగ్ బిల్లులు చెల్లించటానికి రైతుల ఖాతాల్లో జమ అవటానికి అవరోధంగా వున్న జి.ఎస్.టి., ఇ-ఎం. బుక్ విధానాన్ని తొలగించి రాష్ట్ర ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్లో కేటాయించిన రు.256 కోట్లు రైతుల, నీటి సంఘాల ప్రతినిధుల ఖాతాల్లో పాత పద్ధతిలోనే జమ చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు రాష్ట్ర టి.డి.పి. ఫిర్యాదుల విభాగం బాధ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఉదయం విజయవాడ ఎం.జి.రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడును స్వయంగా కలిసి పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఇదే విషయమై గురువారం సాయంత్రం విజయవాడలోని రాష్ట్ర సాగునీటి సంఘాల సమాఖ్య కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్.డి.ఎ. ప్రభుత్వం వచ్చేనాటికి 2014– 2019 లో నీరు-చెట్టులో పనులు చేసిన రైతులకు సంబంధించి రు.427 కోట్లు బకాయిలు వున్నాయని, వీటిలో నుంచి ప్రాధాన్యతా క్రమంలో గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు కంటెంప్ట్ కేసులు, ఇంటెరిమ్ ఆర్డర్లు, రిట్ పిటిషన్ల వారీగా విడుదల చేయటానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో రు.256 కోట్లు కేటాయించటం జరిగిందని,నేటివరకు రు.155.36 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమచేయటం జరిగిందని, ఇంకనూ రు.22 కోట్లు ఫైనాన్స్ డిపార్టుమెంట్లో ఫండ్ క్లియరెన్స్ కోసం పెండింగ్లో ఉన్నాయని, తాజా సి.ఎఫ్.ఎం.ఎస్. మార్గదర్శక సూత్రాల ప్రకారం 2018లో జరిగిన పనులకు ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల దగ్గర అప్లోడ్ చేయటానికి రైతుల జి.ఎస్.టి. నెంబర్లు, ఇ-ఎం.బుక్ అడుగుతున్నారని, 2018 లో పనులు జరిగినపుడు ఈ విధానం లేనందున పాత పద్ధతిలోనే ఈ రు.256 కోట్లు రైతుల ఖాతాల్లో జమకావటానికి చర్యలు తీసుకోవాలని జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్ళినట్లు "ఆళ్ళ " తెలిపారు. ఆయన దీనిపై సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని అని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీరు-చెట్టు ఫిర్యాదుల విభాగం సభ్యులు కవులూరు రాజా చంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలిసిన శ్రీనివాస్



**నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:**మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ జనం క్యూ కడుతున్నారు. ప్రతి రోజూ ఈ కార్యక్రమం కొనసాగుతుండంతో సమస్యలు చెప్పుకునేందుకు వస్తున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతున్నది. నేటి ఉదయం నుంచే ఉండవల్లి నివాసం వద్ద వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, యువత, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు బారులు తీరారు. లోకేశ్ ప్రతి ఒక్కరి వద్ద వినతి పత్రాలు స్వీక రించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నందిగామ నివాసి సాయి శ్రీని వాసరావు మంత్రి నారా లోకేష్‌కు సమస్యను తెలపగా ఓపిగ్గా విని త్వరలోనే దానికి సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని, అధికారులు సమస్యను పరిశీలించి పరిష్కారం చేస్తారని సాయి శ్రీనివాసరావు తెలిపారు.

## సీనియర్ టీడీపీ నేత మోటూరు సుబ్బయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**మొవ్వ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన మోటూరు వెంకట సుబ్బయ్యను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గురువారం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ గ్రామ సర్పంచ్, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసి సభ్యులు అయిన మోటూరు వెంకటసుబ్బయ్య ఇటీవల కంటికి శస్త్రచికిత్స చేయించుకోవడంతో కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండిపర్రులో స్వచ్ఛతాహి కార్యక్రమం నిర్వహణ






**పామర్రు, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ తహి కార్యక్రమం పక్షోత్సవంలో భాగంగా పామర్రు మండలం కొండిపర్రు గ్రామంలోని హైస్కూల్లో విద్యార్థులకు స్వచ్ఛత పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడంతోపాటు పచ్చదనం పరిశుభ్రత అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సరోజినీ, మోకారపు ఆంజనేయులు పసుపులేటి విజయ్ కుమార్, నూకవరపు కిరణ్, ఏకుల చిరంజీవి, ముదునూరు సువర్ణరాజు, ముత్తంశెట్టి సత్యం సుకుమార్, మట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయంతిపురం ఎస్సీ కాలనీలో వరదనీరు తొలగింపుకు చర్యలు చేపట్టండి



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** ఇటీవల వచ్చిన వర్షాలు, వరదలు వలన మండలంలోని జయంతిపురం ఎస్సీ కాలనీలో మోకాళ్ళ లోతు నీళ్లలో బాధితులు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆ నీటిని తొలగింపు చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ అన్నారు. పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం వరద నీరు తొలగించి బాధితులను ఆదుకోవాలని కోరుతూ తాహసిల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట కృష్ణ మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా వరదల వల్ల ఎస్సీ కాలనీలో వరద నీటితో ఇబ్బందులు పడుతున్నారని వరద నీటికి తోడు ఫ్యాక్టరీల నుండి వచ్చే కెమికల్ నీరు ఈ వరద నీటిలో కలవడం వల్ల బాధితులకు చర్మవ్యాధులు, జ్వరాలు, కాళ్లు పాయటం వంటివి జరుగుతున్నాయని తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన వరద నీరు తొలగింపు చర్యలు చేపట్టాలని వరదనూరు భవిష్యత్తులో రాకుండా శాశ్వత ప్రాతిపదికన చెరువుకు ఆనకట్ట కట్టాలన్నారు. బాధితులకు ఇంకా అందాల్సిన నిత్యవసర వస్తువులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జె వెంకటరావు పాల్గొన్నారు.




## వరద బాధితులకు డ్వాక్రా మహిళల చేయూత

**నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** వరద బాధితుల సహాయార్థం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ డ్వాక్రా సంఘాల మహిళలు సేకరించిన మొత్తాన్ని గురువారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారన్నారు. వారు సేకరించిన మొత్తం రూ.60వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్ రూపంలో అందజేశారు. సామాజిక దృక్పథం కలిగిన మహిళలను ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య అభినందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, విపత్తు సమయంలో ఏడుపదుల వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చొరవ, సమయస్ఫూర్తి అద్భుతమని ప్రశంసించారు. కలెక్టరేట్‌లో 9 రోజులపాటు బస్సులోనే ఉంటూ అధికారులను చంద్రబాబు పరుగులు పెట్టించారని అన్నారు. వరదలో చిక్కుకుపోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నహస్తం అందించారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, నీరు, పాలు అందించారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పాలన దక్షత వరద బాధితులను విపత్తు నుంచి గట్టెక్కించిందని చెప్పారు. తాను ఎప్పుడు ఇలాంటి విపత్తు చూడలేదన్నారు. దేశంలో ఏ నాయకుడు చంద్రబాబు మాదిరిగా విపత్తుల సమయంలో ఇలా స్పందించిన దాఖలాలు లేవని తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ, మండల పార్టీల కూటమి నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత యోగ క్లాసులు నిర్వహణ



**నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** ముండలంలోని మునగచర్ల గ్రామంలో విద్యార్థులకు యూనివర్సల్ యోగ సెంటర్ యోగా గురూజీ గాడిపర్తి సీతారామారావు ఆధ్వర్యంలో ఉచితంగా యోగా క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురూజీ సీతారాం మాట్లాడుతూ యోగా అభ్యాసం విద్యార్థుల జీవితాలను ఎలా సానుకూలంగా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలన్నారు. మానసిక స్పష్టతను పెంచడం నుండి శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడం వరకు, యోగా విద్యార్థులకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుందని తెలిపారు. యోగా భ్యాసంలో నిమగ్న మవ్వడం వల్ల విద్యార్థుల జీవన నాణ్యత మెరుగుపడుతుందని, బిజీ అకడ మిక్ షెడ్యూల్‌తో వచ్చే ఒత్తిడి, ఆందోళన నుండి విరామం లభిస్తుందని యోగా అనేది శరీరం, మనస్సు కలిసి పనిచేయడానికి అనుమతించే పురా తన భారతీయ క్రమశిక్షణ. ఇది విశ్రాంతి, పునరుజ్జీవనం, ఒత్తిడి తగ్గింపును ప్రోత్సహించడానికి, శ్వాస పద్ధతులు, ధ్యానాన్ని మిళితం చేస్తుంది. విద్యార్థుల మానసిక శారీరక శ్రేయస్సుకు యోగా చాలా అవసరం. యోగా ద్వారా విద్యార్థులు శారీరక, మానసిక ఉల్లాసాన్ని సాధించి, విద్యాపరంగా విజయం సాధిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూకల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శ





**పామర్రు సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజ కవర్గం పరిధిలోని తోట్లవల్లూరు మండలం యాకమూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన సుధీర్ టింబర్ డిపో అధినేత నూకల లింగమూర్తి పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా లింగమూర్తి కుమారులు శేషగిరిరావు,సాంబశివరావులను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలిపారు.

## బీసీల తరుపును సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏపీ ఇంచార్జి యలగాల నూకానమ్మ యాదవ్**



**నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** చట్ట సభల్లో బిసిలకు 33 శాతం రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేయడం అభినందనియం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి యలగాల నూకానమ్మ యాదవ్ తెలిపారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి కేంద్రానికి సిపార్సు చెయ్యాలని తీర్మానించడం ఎన్నికల ముందు బిసిలకు ఇచ్చిన మాట మీద నిలబడ్డ చంద్రబాబు కి మంత్రివర్గానికి ధన్యవాదములు తెలిపారు. ఈ తీర్మానం బిసిల పాలిటి వరం బిసిల బ్రతుకుల్లో పెనుమార్పులు వస్తాయి బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్ అనేది ఎన్నో ఏళ్ల కల ఈ తీర్మానం పై బీసీలు అందరూ సంతోష పడుతున్నారు. వైస్సార్సీపీ గతంలో రెండుసార్లు ఈ అంశంపై మాట్లాడి పైగా పార్లమెంట్ లో బిసి ప్రవేట్ బిల్లు పెట్టి, దానిపై చర్చకు కూడా పట్టు పట్టకుండా వదిలేశారు ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ తీర్మానం కేంద్రాన్ని కూడ ఒప్పిస్తారని నమ్మకం చంద్రబాబు పై ఉందని బిసిలు బలంగా నమ్ముతున్నాం, ఎన్డీఏ ప్రభుత్వనికి బీసీలు అందరి తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి



**కోడూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఏఎన్ఎం పి.సుజాత తెలిపారు. పోషణ అబియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కోడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 8,9 తరగతుల కిశోర బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నిషేద చట్టం గూర్చి, వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం నాయుడు పేట అంగన్వాడి కేంద్రం వద్ద గర్భవతులకు, సీమంతం కార్యక్రమంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## వినాయక విగ్రహం వద్ద శాంతి కల్యాణం



**కోడూరు, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో గంగానమ్మ దేవాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శాంతి కల్యాణం చిట్టిప్రోలు శ్రీనివాస్ దంపతులిచే నిర్వహించారు.

## జనసేన నేత అశోక్‌కి జనసేన నేతల పరామర్శ



**కోడూరు, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన నేత సిద్దినేని అశోక్ నాయుడును జనసేన పార్టీ నేతలు పరామర్శించారు. సిద్దినేని అశోక్ నాయుడు మాతృమూర్తి సిద్దినేని లక్ష్మి గత కొద్దిరోజులు మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారులు అశోక్ నాయుడు, అనిల్ కుమార్ ను ఓదార్చారు. జనసేన పార్టీ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, చన్నగిరి సత్యనారాయణ, లంకే యుగంధర్ రావు, కొండవీటి సునీత, బచ్చు శ్రీహరి, గుగ్గులం అనిల్ కుమార్, టీడీపీ నేతలు బొలిశెట్టి విటల్ రావు, చింతల రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇంటింటికి తిరిగి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అమలులో భాగంగా గృహాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ షాపులు, ఎలక్ట్రికల్ వస్తువుల అమ్మకపు షాపుల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించాలని, ఇందుకు కరపత్రాలను ముద్రించి ప్రజలకు అర్థమైన రీతిలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులను ఇంటింటికి పంపించి పనికిరాని కంప్యూటర్లు, లాప్టాప్‌లు, టెలివిజన్లు, ఫ్రిజ్లు, ఏసీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను సేకరించి ఈ నెల 27వ తేదీ కల్లా జిల్లా కేంద్రానికి చేర్చే విధంగా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ కోసం సంబంధిత పరిశ్రమకు పంపడం జరుగుతుందన్నారు. ఎల్ఈడి, సిఎఫ్ఎల్ బల్బులు ట్యూబ్ లైట్లు, బ్యాటరీలు మినహాయించాలని, నిపుణుల ఆధ్వర్యంలో వాటిని ప్రత్యేకంగా సేకరించి తరలించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రేపటి నుంచి వారం రోజుల పాటు సచివాలయం సిబ్బంది చేత ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు, కరపత్రాలను ప్రజలకు అందించే విధంగా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బంది ఇంటింటిని ఎలాగూ సందర్శిస్తారు గనుక, అదే సమయంలో ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఎన్ఐసి ఏడిఐఓ సెల్వినా పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రులు

**కోడూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని వీ.కొత్తపాలెంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో, చవితి పందిట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ యువ నాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పూతబోయిన కరుణకుమార్, పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, అవనిగడ్డ మండల ఉపాధ్యక్షులు మండలి శివప్రసాద్, పార్టీ నాయకులు యలవర్తి వినోద్, యలవర్తి చంద్ర, యలవర్తి పవన్, యలవర్తి ఆది, సీహెచ్.గంగాధరరావు, సనకా నరేంద్ర, రేపల్లె రాము, రేపల్లె రాజారావు, కమిటీ పెద్దలు, జనసైనికులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స్యకారుల సహకార సంఘం ఏకగ్రీవం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా మత్స్యకారుల సహకార సంఘము, మచిలీపట్నం యొక్క సంఘ ఎన్నికలు ఏకగ్రీవముగా తెలుగుదేశం పార్టీ కైవశం చేసుకున్నది. సంఘ అధ్యక్షులుగా కొక్కిలిగడ్డ నాగ రమేష్, ఇతరులు 10 మంది పాలకవర్గ సభ్యులుగా ఈ రోజు నిర్వహింపబడిన ఎన్నికలలో ఎన్నికకాబడినారు. మత్స్యకారుల సహకార సంఘాల బల్ సేతనికి సంఘము కృషి చేయాలని, నూతనంగా ఎన్నికైనా అధ్యక్ష కార్యవర్గ సభ్యులకు అభినందనలు శుభకాంక్షలు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలియపరచినారు. ఎన్నికల అనంతరం జరిగిన అభినందన సభల్ పలువురు పట్టణ, జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనినారు. ఎండీ ఇలియాస్ బాషా, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నగర ప్రధాన కార్యదర్శి పిప్పళ్ళ వెంకన్న, మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మెన్, లంకే హరి, ఊగంటి రాంబాబు, వటపల్లి రమేష్, లంకే నారాయణ ప్రసాద్, సభ్యులు, లకనం నాగంజనేయులు, మత్స్యకార జిల్లా నాయకులు, 19 వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత, బండారు నాని, కాగిత గోపాలకృష్ణ, చిన్నాపురం సర్పంచ్ కాగిత వెంకటేశ్వరరావు, ఎక్స్ ఎంపీపీ కుంచె నాని,రూరల్ అధ్యక్షులు రాజుల పార్టీ వెంకటేశ్వరరావు, మనవల్లి నాగేశ్వరరావు, లంకె హరికృష్ణ, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే

# నగరం అందంగా ఉంటుంది





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం ఉంటేనే నగరం పరిశుభ్రంగా, అందంగా ఉంటుందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్ర సురక్షసిబిర్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నిత్యం పగలు రాత్రి శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సఫాయిమిత్ర సురక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలోనే కాకుండా 40 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో మూడు వేలకు పైగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సఫయి మిత్ర సూరఖ శిభిర్ లో పారిశుధ్య కార్మికులుకు డాక్టర్లు ఉచితం గా ఆరోగ్య పరీక్షలు చేసారు, అవసరమైన పారిశుధ్య కార్మికులుకు రక్త పరీక్షలు, మధుమేహం, థైరాయిడ్, తదితర పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు ఇచ్చారని కమీషనర్ ధ్యాన చంద్ర అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 50 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 5, 6వ తేదిలలో 2వ,4 వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 33 కేసులలో, మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు ఒకరికి 15 రోజులు జైలు శిక్ష, ఒకరికి 07 రోజుల జైలు శిక్ష, 07 గురికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున, మిగిలిన 24 మంది కి ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం 33 మందికి జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

# ఘనంగా మహాకవి, పద్మ భూషణ్ డా. బోయి భీమన్న 113వ జయంతి ఉత్సవం







**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగు జాతి గొప్పదనాన్ని, తెలుగు సాహితీ సౌరభాన్ని ప్రజలందరికీ అందించిన మహాకవి, పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు..గురువారం రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మహాకవి, పద్మ భూషణ్ డా. బోయి భీమన్న 113వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అయింది. ప్రముఖ చిత్రకారులు, భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు మల్లికార్జున రావు అందించిన బొమ్మ కావ్య చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు.. అనంతరం బోయి భీమన్న సతీమణి, సుప్రసిద్ధ కవయిత్రి హైమావతిని శాలువాతో సత్కరించారు.. బోయి భీమన్న పురస్కార గ్రహీత– 2024 మొవ్వ వృషాద్రిపతిని శాలువాతో సత్కరించి, రూ. 2 లక్షలు నగదు పురస్కారాన్ని మంత్రి కందుల దుర్గేష్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాహిత్యాన్ని వేదికగా చేసుకుని కుల నిర్మూలనని చీల్చి చెండాడిన వ్యక్తి కీర్తి శేషులు బోయి భీమన్న అని తెలిపారు..కుల, మత, వర్గ విభేద రహితమైన భారత జాతి ఆవిర్భవించాలనేదే తన ధ్యేయం అంటూ ప్రకటించి తన దశబ్దాల సాహిత్యాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి భీమన్న అని కొనియాడారు. గంగిగోవు పాలు గరిటెడు అయిన చాలు అన్నట్లుగా ఒక చక్కటి సాహిత్య కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.. రాష్ట్రాన్ని కళా సాంస్కృతిక వైభవాన్ని సుసంపన్నం చేసిన లబ్ద ప్రతిష్టులను స్మరించుకోవడం, సజీవంగా ఉన్న వారిని గౌరవించుకోవడం మన కర్తవ్యమని ఆయన అన్నారు.. తెలుగు భాష గొప్పదనాన్ని, ఆంధ్ర సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్న సదుద్దేశంతో చేసే కార్యక్రమాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. జాతీయవాదం తో పాటు దళిత వాదాన్ని కూడా సమ్మిళితం చేసిన మహోన్నత వ్యక్తి బోయి భీమన్న అని మంత్రి అన్నారు.. తన సాహిత్యం ప్రజలను రంజింప చేయడమే కాకుండా ఆలోచింపజేస్తుందన్నారు.. సామాజిక చైతన్యంతో రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప వ్యక్తి, కవి బోయి భీమన్న అని మంత్రి అన్నారు.. అంబేద్కరుడా అనే పాట దళిత జాతీయ గీతంగా నిలిచి వాడ వాడ ల్లో వినిపించింది అన్నారు. ఆయన సాధించిన ప్రగతి, సాహితీ పరంగా చూపించిన చొరవ ఈ రాష్ట్రాన్ని కేవలం ఆంధ్ర మహాసభ అనే ప్రాంతం నుంచి దళిత మహాసభ వైపుకు నడిపించిన విధానాన్ని మంత్రి కొనియాడారు. పాలేరు నుంచి పద్మశ్రీ వరకు బోయి భీమన్న అని బోయి హైమావతి రాసిన కథనం సజీవంగా నిలిచిందన్నారు.. రాగవాశిష్టం అనే నవల అరుంధతి వశిష్టుల పరిణయ గాథ అని, సున్నిత ప్రేమ భావాన్ని నడిపించడంలో, పెంచండంలో బోయి భీమన్న ప్రత్యేకంగా నిలిచిందన్నారు. అంబేద్కర్ భావజాలానికి సాహిత్య ప్రతిఫలమే బోయి భీమన్న సాహిత్యం అన్నారు.. అంబేద్కర్ భావజాలాన్ని సాహిత్య రూపంలో తీసుకొచ్చిన బోయి భీమన్న ప్రాతస్మరణీయులు, చిరస్మరణీయులని మంత్రి తెలిపారు. దళిత వర్గాలకే సముచిత స్థానం కల్పించాలన్న ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ కార్యక్రమం నిర్వహించిందన్నారు. తన సాహిత్యం ద్వారా దళిత ఉద్యమ నేతగా భీమన్న ఎదిగారని వివరించారు. దళిత వర్గాలకు సముచిత స్థానం కల్పించాలన్న సదుద్దేశంతో సాహితీ ప్రక్రియను కొనసాగించారన్నారు.. లలితమైన విధానంలో సున్నితత్వ భావాన్ని స్ఫురింపజేశారన్నారు. బోయి భీమన్న రాసిన పాలేరు అనే నాటకం ఆనాటి సమాజంలోని ప్రజలను ప్రభావితం చేసింది అన్నారు. పలువురు విద్యాధికులు కావడానికి, సమాజంలో ఐఏఎస్లుగా ఎదగడానికి ప్రేరణగా నిలిచిందన్నారు.. ఆంధ్ర మహాసభలను దళిత ఉద్యమం వైపు నడిపించిన కీర్తి బోయి భీమన్నకి దక్కుతుందన్నారు..తన రచనలతో అణగారిన సమాజాన్ని ప్రేరేపించిన సమరసతా సాహిత్య సిద్ధాంతకర్త బోయి భీమన్న అన్నారు. భీమన్న అవిశ్రాంత సాహితీ సేవలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు, మరెన్నో గౌరవ సత్కారాలు, పదుల సంఖ్యలో అవార్డులు వరించాయన్నారు.

కళా ప్రపూర్ణ, కేంద్ర సాహిత్య అకాడమీ, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు ఆయన ఘన కీర్తికి తక్కువే అన్నారు. పద్యం, గద్యం, గేయం, నాటకం, నాటిక, వచన కవిత వంటి పలుసాహితీ ప్రక్రియల్లో 70కి పైగా రచనలను వెలువరించిన భీమన్న భావం సున్నితం! భాష సుందరం! అన్నారు.. సాహిత్యంలో భీమన్న సృష్టించిన ఒరవడి అద్వితీయం, అజరామరం అని మంత్రి కొనియాడారు.. ఆయన రచనలన్నింటిలోనూ అంతర్లీనంగా ఉన్న విషయం ఒక్కటే"భారతజాతి ఏకత్వం"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, బోయ భీమన్న మేనకోడలు మధుగీత, బోయి భీమన్న పురస్కార గ్రహీత –2024 సుప్రసిద్ధ సాహితీ కారులు, నాటకరంగ ప్రముఖులు మొవ్వ వృషాద్రిపతి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. శ్రీనివాస్, సహాయ సంచాలకులు పెంచలయ్య, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ బుడమేరుకు యాక్షన్ ప్లాన్



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ బుడమేరు చేపట్టేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడానికి ముందుగా ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, సర్వే అధికారులతో విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి వరదలతో ముంచెత్తుతూ బెజవాడ దుఃఖ దాయని అనిపేరున్న బుడమేరుకు భవిష్యత్ లో ఆపేరు లేకుండా, విజయవాడ ను ముంపు రహిత నగరంగా మార్చేలా చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి లక్ష్యం మేరకు అన్ని శాఖల అధికారులతో గత మూడు రోజులనుండి సమీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు మంత్రి రామానాయుడు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి పాత ఛానల్, విజయవాడ నగరం,గుడివాడ నుండి, కొల్లేరు మీదుగా వెళ్తుంది. వెలగలేరు, కవులూరు, ఈలప్రోలు, పైడురుపాడు, గొల్లపూడి మీద నుండి, విద్యాధరపురం, విజయవాడ లోని 14,15,16 వార్డులకు సంబంధించి గుణదల, రామవరప్పాడు, ప్రసాదం పాడు, ఎనికేపాడు, వరకు మొత్తంగా 13.25 కిలోమీటర్లు వరకు బుడమేరు ఆక్రమణలకు గురికాగా ఇందులో ఎక్కువ వ్యవసాయ ఆక్రమణలుగా గుర్తించారు. వీటిలో ప్రత్యేకంగా విద్యాధరపురం నుండి గుణదల వరకు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోనే 202 ఎకరాలకు గానూ 70 ఎకరాలు ఆక్రమణకు గురికాగా వీటిలో 3051 ఇళ్ళ నిర్మాణాలు జరిగినట్లు గుర్తించామని అన్నారు.ఇలా బుడమేరు విస్తరణ ఎంత,ఇందులో ఆక్రమణలు ఎంత అయ్యాయి అని గుర్తించడమైనది. ఇవన్నీ కూడా ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టడం,అదేవిధంగా చీమలవాగు, కేసరపల్లి, ఎనికేపాడు,యూటిల సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉంది.ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు వెళ్ళే 50.6 కిలో మీటర్ల కాలువ గట్లను మరింత బలోపేతం చేయడం,ఈ గట్టును ఎంత మేర,ఎక్కడెక్కడ బలోపేతం చేయాలి,లైనింగ్,విస్తరణ పనులు ఎంత మేర చేయాలో సమీక్షించాం. బుడమేరు పాత ఛానెల్ అంతా నగరంలోని ఇళ్ళ మధ్య నుండి ప్రవహిస్తుంది కావున, దీనికి సమాంతరంగా వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ నుండి పాముల కాలువ,ముస్తాబాద్ కెనాల్ మీదుగా ఎనికేపాడు కెనాల్ ను విస్తరణ చేయడం ద్వారా బుడమేరుకు వచ్చే వరద నీటిని మళ్ళించే అవకాశం ఉంటుంది.అందుచేత పాముల కాలువ,ముస్తాబాద్ కాలువ లు ఇరిగేషన్ పరంగా ఎంత వరకు విస్తరణ చేయవచ్చు,ఈ ప్రాంతంలో అంతా కూడా వ్యవసాయ భూములే కాబట్టి అక్కడ దీనికి ఉన్న అవకాశాలను గుర్తించాలని అధికారులకు సూచించాం.ఇలా అన్ని అంశాలూ ఒక కొలిక్కి వచ్చిన తరువాత ఒక ప్రజెంటేషన్ తయారు చేసుకుని యాక్షన్ ప్లాన్ ను ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి ఆయన నిర్ణయాన్ని బట్టి బుడమేరు ఆపరేషన్ ను ప్రారంభిస్తాం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

# రుణాల రీషెడ్యూల్‌లింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు బ్యాంకులు ముందుకొచ్చి కల్పించిన రుణాల రీషెడ్యూలింగ్ సౌకర్యాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని.. వినియోగ రుణాలు, కొత్త మూలధన రుణాలూ పొందేందుకు వీలున్న నేపథ్యంలో బ్యాంకులకు దరఖాస్తులు సమర్పించాలని రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. గురువారం లీడ్ బ్యాంక్ యూబీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. బ్యాంకర్లు, బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముంపు ప్రభావంతో కష్టాల్లో ఉన్న బాధితులకు భరోసా కల్పించేలా, విశ్వాసం పెంపొందించేలా బ్యాంకులు విజయవాడలోని 179 సచివాలయాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సేవలందించాలని కోరారు. ఏడాది మారటోరియంతో రుణాల రీషెడ్యూలింగ్‌తో పాటు ముంపుబారిన పడిన గ్రౌండ్‌ఫ్లోర్ కుటుంబాలకు రూ. 50 వేలు, మొదటి, ఆపై అంతస్తుల్లో ఉన్న కుటుంబాలకు రూ. 25 వేల వినియోగ రుణాలు మంజూరు చేయొచ్చన్నారు. అదే విధంగా ఈ రుణాలకు మూడు నెలల మారటోరియం, 36 నెలల రీపేమెంట్ పీరియడ్ వర్తిస్తుందన్నారు. చిన్న వ్యాపార, వాణిజ్య సంస్థలకు తమ అవసరాలకు అనుగుణంగా పెట్టుబడికోసం కొత్త రుణాలు కూడా మంజూరు చేయొచ్చన్నారు. సహజ విపత్తు ప్రభావిత జిల్లాకు ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం అందించాల్సిన అన్ని సహాయసహకారాలనూ అందించేందుకు బ్యాంకర్లు కృషిచేయాలన్నారు. బల్క్ మెసేజ్‌ల తో పాటు నేరుగా కూడా మాట్లాడి బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకునేలా వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ప్రోత్సహించాలని, చేయిపట్టి నడిపించాలని సూచించారు. నీట మునిగిన గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు చొప్పున, మొదటి, ఆపై అంతస్తుల్లోని ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పరిహారాన్ని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారని.. దీనికితోడు రుణాల రీషెడ్యూల్, వినియోగ, కొత్త రుణాల మంజూరు చేయడం ద్వారా బాధితులను కష్టాల నుంచి గట్టెక్కించవచ్చని పేర్కొన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ కేంద్రం విజయవంతమైన నేపథ్యంలో ఇదే తరహాలో ప్రత్యేక బ్యాంకింగ్ సేవల ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటుచేయడం జరుగుతోందని జె.నివాస్ తెలిపారు.

### త్వరితగతిన క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్

వరద ప్రభావంతో దాదాపు 48 వేల వాహనాలు దెబ్బతిన్నాయని.. నష్టం వాటిల్లిన ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఇప్పటికే పరిహారం ప్రకటించడం జరిగిందని.. ఇదే విధంగా ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందన్నారు. చిన్నిచిన్న రిపేర్లు అవసరమైన వాటిని బాగుచేయించే ప్రక్రియ రెండు, మూడు రోజుల్లో పూర్తవుతుందన్నారు. ఎంఎస్ఎంఈలకు సంబంధించి అన్ని విధాలా అవసరమైన సహాయసహకారాలు అందించడం జరుగుతోందని నివాస్ తెలిపారు.

### సమష్టి కృషితో బాధితులకు చేయూతనందించాలి: కలెక్టర్ డా. జి.సృజన

వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అధికార యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తోందని, దీనికి బ్యాంకులు కూడా తోడై సమష్టి కృషితో బాధితులకు చేయూతనందించాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. డీసీసీ, ఎస్ఎల్‌బీసీ వరుస సమావేశాలు, ముఖ్యమంత్రి మార్గనిర్దేశనం తదితరాలతో ప్రాథమికంగా ఖరారైన నిర్ణయాలను సమర్థవంతంగా అమలుచేసేందుకు బ్యాంకర్లు కృషిచేయాలని కలెక్టర్ సృజన కోరారు. బీమా సంస్థలకు అందిన క్లెయిమ్‌లు, సెటిల్‌మెంట్‌లో పురోగతి తదితర అంశాలపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, వివిధ బ్యాంకులు, బీమా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించండి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, బుడమేరు వంతెన, పైపుల్ రోడ్, ఉడా కాలనీ, న్యూ రాజీవ్ నగర్, కండ్రిక జర్నలిస్ట్ కాలనీ, 33 తోముల రోడ్డు, ఆంధ్రజ్యోతి రోడ్డు, పిఎన్‌టి కాలనీ వాంబే కాలనీ, పైపుల్ రోడ్ జంక్షన్ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని సైడ్ డ్రైన్లలో పూడికలు ఎప్పటికప్పుడు తీసివేయాలని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఊడవాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసేయాలని, రోడ్లన్నీ నీళ్లతో శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఎక్కడ లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా వరదనీటి నిల్వలు ఉన్నచో వెంటనే వాటర్ పంపులతో తీసేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ, దోమలు, వాటి వల్ల కలుగు వ్యాధులను యాంటీ లార్వే ఆపరేషన్లు నిరంతరం చేస్తూ, అధికారులు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో పాటు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ శివసేన కవ్వింపు రాజకీయాలను తరిమికొట్టాలి





## సంజయ్ గైక్వాడ్ ను అరెస్టు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలి

## కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏఐసీసీ పిలుపుమేరకు పీసీసీ ఆదేశాల మేరకు గురువారం కృష్ణాజిల్లా మచిలీపట్నం స్థానిక చిలకలపూడి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ మాట్లాడుతూ మహారాష్ట్ర శివసేన షిండే వర్గం శాసన సభ్యుడు సంజయ్ గైక్వాడ్ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసి యావత్ భారత ప్రజానీకానికి దిగ్భ్రాంతికి గురి చేశాడని అతనిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని అతనిని కఠినంగా శిక్షించాలని కోరారు. గత పది ఏళ్లలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత దేశంలో కవ్వింపు రాజకీయాలు ద్వేషపూరిత మాటలు ఎక్కువ అయ్యాయని, దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఆపాలని పిలుపునిచ్చారు. బీజేపీ శివసేన కవ్వింపు రాజకీయాలను తరిమికొట్టాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీని కలిసి వినతి పత్రం అందించి శివసేన షిండే వర్గం శాసనసభ్యుడు సంజయ్ గైక్వాడ్ ను అరెస్టు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మువ్వా మోహన్ రావు, మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెలసిల సుబ్రహ్మణ్యం, పీసీసీ డెలిగేట్ కోక ఫణి భూషణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచలి చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్ మహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

# సైబర్ సిటిజన్ యాప్‌పై అవగాహన





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, యువతకు సోషల్ మీడియా, సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్లు పి.శ్రీనివాస్, మాచవరం ఇన్స్పెక్టర్ ప్రకాష్ రావు ఆధ్వర్యంలో గురువారం మాచవరంలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలపై సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ.... సైబర్ నేరం అంటే ఏమిటి? సైబర్ నేరాలు ఏ విధంగా ఉంటాయి? సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా ఫిర్యాదు చెయ్యాలి? ఫిర్యాదు సమయంలో దర్యాప్తు అధికారులకి సమర్పించాల్సిన ఆధారాలు ఏమిటి వాటిని ఎలా సేకరించాలి? వంటి విషయాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సైబర్ నేరాలకి గురికాకుండా ఉండాలంటే ఏవిధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలి, ఒక వేళ సైబర్ నేరానికి గురైతే ఏవిధంగా స్మార్ట్‌ఫోన్‌ను తెలివిగా ఉపయోగిస్తే క్షణాల్లో ఏ సమాచారమైనా అరచేతిలో అందుబాటులో ఉంటుందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అంతేవేగంగా కష్టాల్లో పడతామన్నారు. ఏ యాప్‌లో ఏముందో పరిశీలించి జాగ్రత్తలు పాటించాలన్నారు. సైబర్ నేరాలు అనేవి ఆన్ లైన్ లో గేమ్స్, ఆన్ లైన్ లోన్స్, క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం, పార్ట్ టైం జాబ్స్ అంటూ వ్హాట్స్ యాప్ ద్వారా, పేస్ బుక్, ఇన్ స్టాగ్రం, ట్విట్టర్, టెలిగ్రాం మొదలైన యాప్ ల ద్వారా ఫేక్ ఐ.డి.లు, మెసేజ్ రూపంలో వచ్చే లింకులు, బ్యాంక్ కే.వై.సి. అప్ డేట్, ఓ.ఎల్.ఎక్స్. ద్వారా ఆర్మీ అధికారులము అని చెప్పి తక్కువ రేట్ కు వస్తువులు అమ్ముతున్నట్లు చూపించడం ద్వారా, డిల్లీ, ముంబాయి పోలిసులము అని చెప్పి తప్పుడు కాల్స్ చేయడం ద్వారా, కస్టమర్ కేర్ ద్వారా వచ్చే కాల్స్, మెసేజ్‌ల ద్వారా ఏ విధంగా సైబర్ నేరాల భారిన పడతారు అనే విషయాలపై విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించారు. అదేవిధంగా సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చిన్న చిన్న వీడియోల రూపంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి విద్యార్థులతో కూలంకుషంగా వివరించి అవగాహన కల్పించారు. అదేవిధంగా అందరితో సైబర్ సిటిజన్ యాప్ డౌన్లోడ్ చేయించి అవగాహన కల్పించడం జరిగింది. ఎవరైనా నగదు మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు ఫోన్ చేయాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ https://cybercrime.gov.in ద్వారా సైబర్ నేరాలపై ఫిర్యాదు చెయ్యవచ్చునని తెలియజేసారు.



## వరద బాధితుల కొరకు మందులు అందజేసిన కార్పొరేటర్ జాస్తి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఇటీవల వరదల వల్ల ప్రభావితమైన ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు వారి ఆరోగ్యరీత్యా, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రను గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమిషనర్ చాంబర్లో కలిసి ప్రజలకు అవసరమగు మందులను అందజేశారు.

# ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన



## ఐదేళ్ల వైసీపీ అరాచకం నుంచి రూ.5కే కడుపు నింపే స్థితికి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రచారం

## ఈ నెల 20 నుంచి 'ఇది మంచి ప్రభుత్వం' నినాదంతో ఆరు రోజులపాటు ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలుస్తాం

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చి వంద రోజుల వుతున్న సందర్భంగా ఈ నెల 20 నుంచి 'ఇది మంచి ప్రభుత్వం' నినాదంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఆరు రోజులపాటు ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలవనున్నామని ఎన్టీఆర్ జిల్లా నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గురువారం ప్రకటనలో మాట్లాడుతూ, చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం తొలి వందరోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాన్ని, చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాల్ని వారికి వివరిస్తామన్నారు. ఆరు ముఖ్యమైన అంశాలతో కరపత్రాన్ని రూపొందించారని, ప్రభుత్వ లోగోతోనే కరపత్రాన్ని సిద్ధం చేశారన్నారు. "సంక్షోభంలోనూ సంక్షేమం సాధించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి వంద రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం" అని పేర్కొన్నారు. 16,437 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించడం ద్వారా నిరుద్యోగ యువతకు అండ పింఛను మొత్తాన్ని ఒకేసారి రూ.1000 పెంచి రూ.4వేలు చేయడంతో పాటు, ఎన్డీయే అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో ఒక్కొక్కరికీ రూ.7 వేల చొప్పున అందజేశాం. ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేసి దేశంలోనే ఇదో తిరుగులేని సంక్షేమ చరిత్ర నిలబడ్డారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,674.47 కోట్లు చెల్లించి అన్నదాతను ఆదుకున్నాం. స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశాం. పేదలకు పూటకు రూ.5కే ఆకలి తీర్చే 100 అన్నక్యాంటీన్లను పునఃప్రారంభించాం. 'ల్యాండ్ టైటిలింగ్ యాక్టు' రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాం. విజయవాడ నగరం వరదల్లో విలవిల్లాడుతున్నప్పుడు చంద్రబాబు పది రోజులపాటు బస్సులోనే ఉంటూ, నిద్రాహారాలు మాని ప్రజల్ని ఓ తండ్రిలా కాపాడారు. తాను పది రోజులు బస్సులోనే పడుకొని పనిచేసి ఆదర్శంగా నిలిచారు. ఆయన శ్రమ రాష్ట్రం లోపలా బయటా అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందిందని తగిరాల సౌమ్య ఈ సందర్భంగా వివరించారు.


## విలేకరులు కావలెను

సూర్య దినపత్రిక నందు

కంచికచర్ల, చందర్లపాడు,

ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో

పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999